సమగ్ర తెలుగు దినపత్రిక

Website: www.adugunews.com

# అడుగు

The Step Towards The Truth..

హైదరాబాద్ | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | సంపుటి: 01 | సంచిక: 252 | పేజీలు: 4 | వెల: రూ.6:50

Published from Telangana, Andhra Pradesh | చీఫ్ ఎడిటర్: డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ | Mail: adugudaily@gmail.com


## బీహార్ ఎన్నికలు..

### మహాగర్ బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్
### డిప్యూటీ సీఎం అభ్యర్థిగా వీఐపీ అధ్యక్షుడు సహాని

న్యూఢిల్లీ, అక్టోబర్23 (అడుగు న్యూస్): బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం సమీపిస్తుంది. అలాంటి వేళలో సైతం విపక్ష కూటమి మహాగర్‌బంధన్‌లో సీట్ల సర్దుబాటు ఒక్క కొలిక్కి రావడం లేదు. అయితే ఈ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం ఏకాభిప్రాయానికి వచ్చినట్లు

మిగతా 3లో..

## సబ్ రిజిస్ట్రార్ల నియామకం


### రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14మంది

హైదరాబాద్,అక్టోబరు23: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందుకు సంబంధించిన విషయాలను మీడియాకు

మిగతా 3లో..

## కర్నూలులో
# ఘోరం

బిగ్ బ్రేకింగ్... ఫ్లాష్ ఫ్లాష్



### బైకు బస్సు ఢీ, చెలరేగిన మంటలు
### 20 మంది మృతి, పలువురికి గాయాలు
### మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం
### విషాదాన్ని మిగిల్చిన చిన్న టేకూరు అగ్నిప్రమాదం

కర్నూల్, అక్టోబర్ 24 (అడుగు న్యూస్): ఆంధ్రప్రదేశ్ లో కర్నూలు జిల్లా, కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని కుదిపేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఒక బైక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి క్షణాల్లోనే బస్సు మొత్తం

మిగతా 3లో..

# కలబడొద్దు... కలిసే ఉందాం

## ప్రజల ముందు పలచన కావొద్దు
## ప్రతిపక్షాల ముందు చులకన కావొద్దు
## మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి హితవు
## బీసీలకు 42శాతం రిజర్వేషన్లే లక్ష్యం

- హై కోర్టు తీర్పు తర్వాతే స్థానికంపై నిర్ణయం
- 3న హై కోర్టు తీర్పు వెలువడే అవకాశం
- 7న మరోసారి కేబినెట్ భేటీలో నిర్ణయం
- ఇక ఎంతమంది పిల్లలున్నా పోటీ చేయొచ్చు
- ఇద్దరు పిల్లల నిబంధనకు కేబినెట్ తిలోదకాలు
- బిల్లును గవర్నర్ జిష్టుదేవ్ కు పంపాలని నిర్ణయం
- ఎఐ తోనే శ్రీశైలం సొరంగం తవ్వకం
- 2027లో నల్లగొండకు మంచినీరు
- 15వేల మెగావాట్ల బ్యాటరీ విద్యుత్ స్టోరేజీ ప్లాంటు
- రాష్ట్ర మంత్రి వర్గ నిర్ణయాలు
- మీడియా మీట్ లో కలిసి కూర్చుకున్న పొంగులేటి, సురేఖ
- మా అమ్మాయి మాటలకు క్షమాపణలు
- సీఎంపై తొందరపాటు వ్యాఖ్యలు
- సర్దుకు పోయాం.. సమస్యల్లేవు : కొండా సురేఖ

హైదరాబాద్, అక్టోబర్23(అడుగు న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో ఎస్ ఎల్ బీసీ, స్థానిక ఎన్నికలతో అనేక అంశాలపై కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ప్రపంచంలోనే పొడవైన ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పునరుద్ధరించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. మిగిలిన సొరంగం పనులను అత్యాధునిక డ్రిల్లింగ్ నైపుణ్యంతో చేపట్టాలని నిర్ణయించారు. ఎస్ ఎల్ బీసీ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయడం వల్ల గ్రావిటీ ద్వారా 3.50 లక్షల ఎకరాలకు నీళ్లను అందించటంతోపాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించవచ్చని భావించారు. ఇప్పటి వరకు సొరంగం

మిగతా 2లో..

# లిక్కర్ కిక్కు!

- దందా కల్వకుంట్ల ఫ్యామిలీ పేటెంట్
- కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కోలేదా?
- మీరు బీజేపీ కాళ్ళపై పడలేదా?
- నేను లేఖ రాస్తే రిజ్వీ వీఆర్ఎస్సా?
- కేటీఆర్ వి బుద్ధిలేని మాటలు
- ఆయనేమైనా గడ్డి తింటున్నాడా?
- మంత్రి జూపల్లి కృష్ణారావు ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 23 (అడుగు న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో లిక్కర్ వివాదం మరో సంచలనాన్ని రేపింది. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విపక్ష నేతలు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావుపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. గురువారం క్యాబినెట్ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లిక్కర్ దందా అంటే కల్వకుంట్ల కుటుంబ బ్రాండ్. అది వారి



## సీఎంపై మాట్లాడితే మొగోడు కారు

### కేటీఆర్ పై విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్23: సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆది శ్రీనివాస్ 'కేటీఆర్.. నువ్వెన్ని పెడబొబ్బలు పెట్టినా ఏం ఉపయోగం లేదు. మా ముఖ్యమంత్రి పైన పిచ్చి పిచ్చిగా వాగినంత మాత్రాన నువ్వు పెద్ద మొగోడివి కావు' అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంత కాలం కేటీఆర్, కేసీఆర్ ఇద్దరు కలిసి తెలంగాణను దోచుకున్నారని

మిగతా 2లో..

## తుమ్మలతో పసుపుబోర్డు సెక్రటరీ భేటీ



హైదరాబాద,అక్టోబర్23(అడుగు న్యూస్): తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన పసుపు బోర్డు గత ఆరు నెలలుగా చేపట్టిన కార్యక్రమాల వివరాలు బోర్డు సెక్రెటరీ ఎన్. భవానీశ్రీ.. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించారు. సచివాలయంలో మంత్రి తుమ్మలను ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా పసుపు సాగుచేసే అవకాశాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం సాగులో ఉన్న రకాలకు బదులుగా అధిక కుర్కుమిన్ శాతం ఉన్న రకాలు సాగు చేయించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. పసుపు ఉత్పాదకాల మార్కెటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పసుపు రైతు ఉత్పత్తి సంఘాలను గుర్తించి రూ.23 లక్షల వరకు రాయితీ కల్పించాలని భవానీశ్రీ కోరారు.

## ఆక్షేపణలు.. చమురుకు రెక్కలు

- రష్యా చమురు సంస్థలపై ట్రంప్ ఆంక్షలు
- రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధింపు
- 19 ఆంక్షల ప్యాకేజీకి ఈయూ ఆమోదం
- భారత్ రష్యా చమురు కొనుగోళ్లను ఆపేస్తుంది: ట్రంప్
- ఉక్రెయిన్ తో శాంతి చర్చలకు విఘాతం : రష్యా
- ఆసియాన్ సదస్సుకు మోదీ వెళ్ళరు
- వర్చువల్ గా పాల్గొనే అవకాశం

### ట్రంప్ టార్గెట్ చేసతాడని మోదీ భయం : కాంగ్రెస్ ఎద్దేవా



హైదరాబాద్,అక్టోబర్23(అడుగు న్యూస్): ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆంక్షలు విధించారు. దీంతో లుకాయిల్, రోస్‌నెఫ్ట్‌పై ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు తీవ్రమైనవి, తర్వగా యుద్ధం పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్

మిగతా 3లో..

# గెలుపే మలుపు!

### ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డులు
### ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలు
### జూబ్లీ టికెట్ రౌడీ షీటర్ కా?
### సునీత విజయం ఖాయం
### జూబ్లీ ఎన్నికపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్,అక్టోబర్23 (అడుగు న్యూస్): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. "కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు.

మిగతా 2లో..

## గో సంరక్షక్ నేతపై కాల్పులు

- తీవ్రంగా గాయపడ్డ సోనూ సింగ్
- 12గంటల్లోపే నిందితుడి పట్టివేత
- ఘటనను నిరసిస్తూ బీజేపీ ఆందోళన
- బీజేపీ డీజీపీ కార్యాలయం ముట్టడి
- బాధితుడిని పరామర్శించిన నేతలు



హైదరాబాద్,అక్టోబర్23(అడుగు న్యూస్): తెలంగాణలో సంచలనం రేపిన పోచారం కాల్పుల ఘటనను12గంటల్లోపే చేధించారు రాచకొండ పోలీసులు. మొత్తం నలుగురు నిందితులలో

మిగతా 2లో..

## డబుల్ ఇంజన్ తో ట్రబుల్.. డబుల్ కాలుష్యం!

దీపావళి దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యాన్ని డబుల్ చేసింది. డబుల్ ఇంజన్ సర్కార్ కూడా ఈ ట్రబుల్ నుంచి ప్రజల్ని బయటేయలేకపోయింది. ఢిల్లీని గాలి, నీరు, శబ్దం, ట్రాఫిక్, పరిశ్రమలు, చివరకు ప్రభుత్వాలు, ప్రజలు కూడా కాలుష్యమయం చేస్తున్నారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధిలేదు. ప్రజలకు స్వీయ నియంత్రణ లేకుండా పోయింది. దీంతో ఢిల్లీ రోజురోజుకు కాలుష్య కాసారంగా మారుతోంది. రెడ్ జోన్ లోకి వెళ్ళుతున్నా, ఢిల్లీని రక్షించేవారే కరువవుతున్నారు.
మార్గం-అడుగు, డా.మార్గం లక్ష్మీనారాయణ

ఎడిటోరియల్ 2వ పేజీలో..

# సంపాదకీయం
## మార్గం - అడుగు



### డబుల్ ఇంజన్ తో ట్రబుల్.. డబుల్ కాలుష్యం!

దీపావళి దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యాన్ని డబుల్ చేసింది. డబుల్ ఇంజన్ సర్కార్ కూడా ఈ ట్రబుల్ నుంచి ప్రజల్ని బయటేయలేకపోయింది. ఢిల్లీని గాలి, నీరు, శబ్దం, ట్రాఫిక్, పరిశ్రమలు, చివరకు ప్రభుత్వాలు, ప్రజలు కూడా కాలుష్యమయం చేస్తున్నారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధిలేదు. ప్రజలకు స్వీయ నియంత్రణ లేకుండా పోయింది. దీంతో ఢిల్లీ రోజురోజుకు కాలుష్య కాసారంగా మారుతోంది. రెడ్ జోన్ లోకి వెళ్ళుతున్నా, ఢిల్లీని రక్షించేవారే కరువవుతున్నారు.

కాలుష్య కారక గాలిని పీల్చడం వల్ల ఢిల్లీలో సగటున ప్రతి మనిషి రోజుకు 9 సిగరెట్లు తాగిన దాంతో సమానమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. దీపావళి వేడుకలు జరిగిన మూడు రోజుల తర్వాత కూడా ఎయిర్ క్వాలిటీ దారుణంగా ఉన్నది. గురువారం ఉదయం 5.30 గంటలకు సగటున ఢిల్లీలో వాయు నాణ్యత 325 వద్ద నమోదైంది. ఢిల్లీని పొగమంచులా కాలుష్యం కమ్మేస్తోంది. పర్యావరణాన్ని కబళిస్తోంది. ఢిల్లీలోని చాలా ప్రాంతాల్లో 300 నుంచి 400 మధ్య ఏక్యూఐ నమోదైంది. ఏక్యూఐ 511కు చేరింది.

అయితే, గాలి, నీరు, భూమి కాలుష్యంపై ఆధారపడి ఉంటాయి. వాయు కాలుష్యం కోసం, గాలి నాణ్యత సూచికని వాడతారు. ఇది సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, పీఎం2.5, పీఎం10, కార్బన్ మోనాక్సైడ్, ఓజోన్ వంటి కాలుష్య కారకాల స్థాయిలను లెక్కిస్తుంది. నీటి కాలుష్యాన్ని రసాయన కాలుష్య కారకాలు, వ్యర్థాలు, ప్లాస్టిక్ స్థాయిలను కొలవడం ద్వారా లెక్కిస్తారు. శబ్ద కాలుష్యాన్ని డెసిబెల్స్ లో లెక్కిస్తారు. గాలి నాణ్యతను పీఎం2.5, పీఎం10 క్యూబిక్ మీటరుకు మైక్రోగ్రాములలో కణాల సాంద్రతను కొలుస్తారు. పీఎం2.5 అనేది 2.5 మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన అతి సూక్ష్మ కణాలు. పీఎం10 అనేది 10 మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన కణాలు.

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పీఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలో అత్యధికంగా నమోద్కెంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పీఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం. దీంతో ఢిల్లీలో భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా, అత్యవసర పనులుంటేనే బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ను రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో భారీగా ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో దవాఖానాల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

నిజానికి కాలుష్య నివారణ పట్టుదల ప్రభుత్వాలలో పెద్దగా కనిపించదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ డబుల్ కాలుష్యంలోకి వెళుతుండటం విషాదమే. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టాలి. కానీ రాజకీయాల కారణంగా పనులు జరగడం లేదు. బీజేపీ చిత్తశుద్ధిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది.

ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఆప్ అధికారంలో ఉన్నప్పుడు టపాసులను నియంత్రిస్తే, హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బీజేపీ, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే జరుగుతోంది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాల నియంత్రిత హామీల మేరకు గ్రీన్ క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతం చెప్పదని, ప్రాథమిక హక్కు ఆరోగ్యాన్ని ప్రభుత్వాలు కాపాడి తీరాలని చెప్పింది. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్ కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది.

దీపావళికి ముందే దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉంది. అయినా, కేంద్రం, ఢిల్లీ బీజేపీ ప్రభుత్వాలు ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా శ్రమించాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు ప్రమాదం కనపడుతుండటంతో ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాల స్థాయిలో రాజకీయాలు ఇంత దరిద్రంగా దాపురిస్తే ప్రజలకు దిక్కేది?

రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

# కలబడొద్దు... కలిసే ఉందాం

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటి వరకు సొరంగం తవ్వకానికి వాడిన టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా అధునాతన డ్రిల్లింగ్ పద్ధతులను అనుసరించేందుకు కేబినెట్ అనుమతించింది. అంచనా వ్యయంలో ఎలాంటి మార్పు లేకుండా మిగిలిన పనులు కూడా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు ఏజెన్సీ ముందుకు వచ్చింది. అదే కాంట్రాక్టు కంపెనీకి సొరంగం తవ్వకం పూర్తి చేసే పనులు అప్పగించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటి వరకు 35 కిలో మీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది. ఫిబ్రవరి 22న జరిగిన దురదృష్టకర ప్రమాదంతో పనులు ఆగిపోయాయి. మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి అటవీ, పర్యావరణ, వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని కేబినెట్ ఆమోదించింది. 2028 జూన్ నాటికి ఎస్ ఎల్ బీ సీ ని పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికే హైకోర్ట్ మధ్యంతర తీర్పు, సుప్రీం కోర్టు తీర్పుల నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికలపై హై కోర్ట్‌లో ఉన్న ఒక పిటిషన్ నవంబర్ 3న విచారణకు రానుంది. ఆ రోజున హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకే నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకుంది.

ఆ రోజున రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ తీర్మానించింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలిగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ ప్రొరోగ్ అయినందున చట్ట సవరణకు గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్స్ తీసుకోవాల్సి ఉ ంటుంది. ఆర్డినెన్స్ ప్రతిపాదన ఫైలును గవర్నర్‌కి పంపించాలని మంత్రివర్గం ఆమోదించింది.రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను వేగంగా పూర్తి చేయాలని కేబినెట్ చర్చించింది. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్బీ నగర్ టిమ్స్, సనత్ నగర్ టిమ్స్, అల్వాల్ టిమ్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర కేబినెట్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ నిర్మాణలను ఎక్కడ చేపట్టాలనే దానిపై విద్యుత్ శాఖ తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నాటి రామగుండం థర్మల్ స్టేషన్ కాల పరిమితి ముగిసినందున దానిని తొలగించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యుత్తు అవసరాలు, రాబోయే పదేండ్ల విద్యుత్తు డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయాలని విద్యుత్తు శాఖను కేబినేట్ ఆదేశించింది. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తికి అనుసరించాల్సిన వ్యూహాలను నివేదించాలని విద్యుత్ శాఖను కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు.

# గెలుపే మలుపు!

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉ పయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

## లిక్కర్ వివాదంపై జూపల్లి కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

పేటెంట్ రైట్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తన లేఖ కారణంగానే ఐఏఎస్ అధికారి రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. నేను లేఖ రాసినందుకే ఎవరో వీఆర్ఎస్ తీసుకున్నారంటే మంత్రిగా నేను ఏం తప్పు చేశాను? ప్రభుత్వ ప్రయోజనం కాపాడటమే నా ధర్మం అని జూపల్లి వ్యాఖ్యానించారు.

అలాగే 2013లో లిక్కర్ బాటిళ్లపై హోలోగ్రామ్ కాంట్రాక్టును ఒక కంపెనీకి అప్పగించారు. ఆ ఒప్పందాన్ని 2014లో మళ్లీ పొడిగించి 2019 వరకు కొనసాగించారు. కాగా, 2019 తర్వాత కూడా ఎలాంటి టెండర్లను పిలవకుండా, నామినేషన్ పద్ధతిలోనే ప్రతి ఏడాది అదే కంపెనీకి కాంట్రాక్టును కొనసాగించడం గమనించామని తెలిపారు. నేను మంత్రినయ్యాక రెండు నెలల్లోనే ఈ అంశం నా దృష్టికి వచ్చింది. ఐదేళ్లుగా టెండర్లు పిలవకుండానే కాంట్రాక్టు పొడిగించారన్నది ఆశ్చర్యం కలిగించింది అని చెప్పారు.

అధికారుల నిర్లక్ష్యంపై సీరియస్ వ్యాఖ్యలు చేస్తూ ఈ కాంట్రాక్టు విలువ ఏటా రూ.40 కోట్లకు సమానం. ఇంత పెద్ద మొత్తాన్ని పారదర్శకంగా టెండర్ల ద్వారా ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వ నష్టమే జరిగింది. నేను దీనిపై రాతపూర్వక లేఖలు పంపాను, కానీ మూడు సార్లు రిమైండర్లు పంపినా ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. ఆయన వివరించినట్లు, 2024 ఆగస్టు 13న, సెప్టెంబర్ 27న, అక్టోబర్ 17న, అలాగే డిసెంబర్ 9న సీఎస్ మరియు సంబంధిత అధికారులకు లేఖలు పంపినప్పటికీ చర్యలు తీసుకోలేదని చెప్పారు.

రిజ్వీ నేతృత్వంలోని కమిటీ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ఆహ్వానించినప్పటికీ, దరఖాస్తులు వచ్చిన నెలల తరబడి ఫలితం ప్రకటించలేదని జూపల్లి ఆరోపించారు. నిజాయితీ అధికారి అని కేటీఆర్ చెప్పిన రిజ్వీనే అనుమతించాం. కానీ ఆయన కూడా ఆదేశాలను అమలు చేయలేదు. దాంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేశాను. అది నా విధి నిర్వర్తనలో భాగం అని జూపల్లి పేర్కొన్నారు.

అయితే, రిజ్వీ వీఆర్ఎస్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, నా లేఖ కారణంగా వీఆర్ఎస్ తీసుకున్నారని చెప్పడం పూర్తిగా అవాస్తవం. ఆయనకు ఏఐజీ సంస్థలో నెలకు రూ.10 లక్షల వేతనంతో ఆఫర్ వచ్చింది. అందువల్లనే పదవీ విరమణ కోరారు. దీనిలో రాజకీయ కుట్ర లేదు అని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వాల ఆర్థిక వ్యవహారాలపై కూడా జూపల్లి ప్రశ్నల వర్షం కురిపించారు. డిస్టిలరీల లైసెన్సులు పునరుద్ధరించకపోవడం వల్ల ఒక్క కంపెనీ కారణంగా నెలకు రూ.23 కోట్లు, పది నెలలకు రూ.230 కోట్ల నష్టం ప్రభుత్వానికి కలిగింది. ఇవన్నీ మునుపటి పాలనా నిర్లక్ష్య ఫలితాలే అని ఆయన అన్నారు. ప్రభుత్వానికి మంచే జరుగాలని కోరాను. అదే తప్పా? నా చర్యల్ని తిరిగి నాపై మోపడం దౌర్భాగ్యం అని వ్యాఖ్యానించారు.

కేటీఆర్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలపై మండిపడుతూ జూపల్లి ఘాటుగా స్పందించారు. కేటీఆర్ అన్నం తింటున్నాడా? గడ్డి తింటున్నాడా? నేను లేఖ రాస్తే వీఆర్ఎస్ తీసుకున్నాడంటే అంత జ్ఞానం మీకెక్కడి నుంచి వచ్చింది? మీరు నాపై వ్యాఖ్యలు చేయడం అవివేకం. నేను పదవులు, డబ్బు కోసమే పని చేసేవాడిని కాదు. నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక, మీ చెల్లెలు ఢిల్లీకి వెళ్లి లిక్కర్ స్కాంలో ఇరుక్కోలేదా? బీఆర్ఎస్‌ను బీజేపీ కాళ్లపై పడేసింది మీరేనా కాదా? అని ఆరోపించారు.

జూపల్లి తమ ప్రభుత్వం పారదర్శక పద్ధతిలో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇక్కడ అవినీతి జరగకూడదనే ఉద్దేశంతో సిస్టమ్‌లో మార్పులు తెస్తున్నాం. అది ఎవరికి ఇష్టం లేకపోతే విమర్శలు చేస్తారు, అని అన్నారు. కేటీఆర్, కేసీఆర్, హరీశ్, కవిత, సంతోష్ %-% ఒకప్పుడు లక్ష రూపాయలు కూడా లేనివారు, ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు కలిగాయి. ఇది ఎలా సాధ్యమో ప్రజలకు చెప్పాలి అని ప్రశ్నించారు.

అదేవిధంగా మీరు బీజేపీ కాళ్లపై పడలేదా? ఈడీ, సీబీఐ కేసుల్లో మీరే చిక్కుకున్నారు. ఇంతకీ ప్రజల ముందే మాట్లాడే అర్హత మీకు ఉ ందా? అని అన్నారు. అదేవిధంగా, నా లేఖలపై మీరు రాజకీయ లాభం కోసం అబద్ధాలు చెబుతున్నారంటే న్యాయపరంగా పరిష్కారం కోసం పరువునష్టం దావా వేస్తాను. ప్రజాసేవకుడిగా నేను ప్రశ్నిస్తే దానికి జవాబు ఇవ్వకుండా చిల్లర రాజకీయాలు ఎందుకు? అని ప్రశ్నించారు.

రిజ్వీ వీఆర్ఎస్‌ను ఆమోదించవద్దని నేనే చెప్పాను. ఇంతకీ నిజాయితీ, ధర్మం గురించి నాకు ఉపదేశాలు చేయవద్దు అని అన్నారు. ఆయన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు లిక్కర్ టెండర్లపై అవినీతి ఆరోపణలు, మరోవైపు కుటుంబ రాజకీయాలపై విమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి.

## గో సంరక్షక్ నేతపై కాల్పులు

మొదటిపేజీ తరువాయి..

ఒకరు పరారీలో ఉండగా, ప్రధాన నిందితుడితోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని మీడియా ముంద ప్రవేశపెట్టారు. బుధవారం సాయంత్రం పోచారం ఐటీ కారిడార్ పోలిస్‌స్టేషన్ పరిధిలో యమ్నంపేట వద్ద ప్రశాంత్ అలియాస్ సోనూ సింగ్ అనే బీజేపి కార్యకర్తపై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన వెంటనే తెలంగాణ బీజేపి కీలకనేతలు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు ఈటల, అధ్యక్షుడు రామచంద్రరావుసైతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనూ సింగ్‌ను స్వయంగా వెళ్లి పరామర్శించారు. దాడి ఘటనపై , పోలీసు వైఫల్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇంతలా రాజకీయ దుమారం రేపిన సంచలన కేసులో అత్యంత వేగంగా నిందితులను పట్టుకోగలిగామంటున్నారు రాచకొండ సీపీ సుధీర్ బాబు. కాల్పుల వెనుక వాస్తవాలను మీడియా సమావేశంలో వివరించిన సీపీ ఏమన్నారంటే.. అక్టోబర్ 22వ తేది సాయంత్రం యమ్నంపేట్ వద్ద జరిగిన కాల్పుల్లో గోసంరక్షక్ నేత ప్రశాంత్ అలియాస్ సోనూ సింగ్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో సోనూ సింగ్ పై కాల్పులకు పాల్పడ్డ ప్రధాన నిందితుడు ఏ1 మొహ్మద్ ఇబ్రహీం ఖురేషీతోపాటు ఇతనికి సహకరించిన నిందితులలో ఏ3 కురవ శ్రీనివాస్, ఏ4 హసన్ బిన్ మొసిన్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఏ2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నట్లు తెలిపారు.స్దానికంగా నివసించే ఇబ్రహీం గత 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడు. కాల్పులు జరిపిన ఇబ్రహీంకు, గాయపడ్డ సోనూ సింగ్ కు గతంలో పరిచయాలున్నాయి. పశువల రవాణాలో భాగంగా అక్రమంగా గోవులను తరలించే క్రమంలో ఆరుసార్లు గోరవాణాను అడ్డుకున్నాడు సోనూ సింగ్. ఇలా అడ్డుకోవడం వల్ల ఇబ్రహీంకు కోటి రూపాయల నష్టం వచ్చింది. భారీగా నష్టం రావడంతో సోనూ సింగ్ పై కక్ష పెంచుకున్నాడు ఇబ్రహీం. వీరిద్దరికి పరిచయం ఏర్పడిన తరువాత గోవులను అక్రమ రవాణా వ్యవహారంలో ఎందుకు తేడా వచ్చింది., గతంలో సోనూ సహకరించాడా అనే కోణంలో సైతం విచారణ చేస్తున్నానట్లు సీపీ తెలిపారు. పశువుల అక్రమ రవాణా చేయాలంటే తనకు 5లక్షల రూపాయలు ఇవ్వాలని సోనూ సింగ్ బెదిరించినట్లుగా ఇబ్రహీంతోపాటు మిగతా నిందితులు చెబుతున్నారు. సోనూ సింగ్ నిజంగా బెదిరించాడా,లేక కావాలనే కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారా అనే అంశాలపై విచారణ చేస్తున్నామన్నారు. అయితే కాల్పులు జరిగిన రోజు నిందితుల్లో ఒకరైన శ్రీనివాస్ , సోనూ సింగ్ ను సెటిల్ చేసుకుందాం రమ్మంటూ కాల్పులు జరిగిన స్పాట్ కు రప్పించాడని సీపీ తెలిపారు. మాట్లడుకుందాం రమ్మంటూ సోనూను పిలిచిన నిందితులు , వచ్చిన వెంటనే కాల్పులు జరిపి పారిపోయారన్నారు. సోనూ సింగ్ పై పక్కా ప్లాన్ ప్రకారమే కాల్పులకు పాల్పడునట్లుగా పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా ముందు ఛత్తీస్‌గఢ్ నుంచి గన్ కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ తోపాటు గన్ , మూడు సెల్ ఫోన్లు సీజ్ చేశామన్నారు. ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సోనూ సింగ్ ఆరోగ్యపరిస్దితి నిలకడగా ఉందని సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఈ సంవత్సరం రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5,110 పశువులను ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకోవడంతోపాటు, పశువుల అక్రమ రవాణాకు సంబంధించి 288 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు సుధీర్ బాబు. హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయం వద్ద భారీ ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ నేతలు డీజీపీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అక్కడికి వచ్చారు. రామచందర్ రావు సహా బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా మిగిలిన బీజేపీ నేతలను అసెంబ్లీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బుధవారం సోనూసింగ్‌పై కాల్పుల ఘటనను నిరసిస్తూ బీజేపీ ఆందోళన చేపట్టింది.బీజేపీ నాయకుల ఆందోళనతో అసెంబ్లీ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

పోలీసులు భారతీయ జనతా పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందు జాగ్రత్తగా డీజీపీ కార్యాలయం వద్ద పోలీసు భద్రతను పెంచారు.అరెస్ట్ సందర్భంగా మీడియాతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ, గోరక్షకులకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. ఒకవైపు ఎంఐఎం గోరక్షకులపై దౌర్జన్యాలకు పాల్పడి హత్యలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఎంఐఎంకు కాంగ్రెస్ సహకరిస్తుందని ఆరోపించారు. బహిరంగంగా గోరక్షకులకు తుపాకీతో కాల్చుస్తున్నప్పటికీ పోలీసులు చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. అనంతరం పోలీసులు రామచందర్‌రావు సహా పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలను అరెస్టు చేశారు.

## సీఎంపై మాట్లాడితే మొగోడు కారు

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. 'మీ బతుకు, నీ అయ్య బతుకు ఏమిటో తెలంగాణ ప్రజలు తేల్చేశారు. అధికారంలో ఉన్న రోజుల్లో సువర్ణపురం దొంగల్లా పాలన చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రగతిభవన్ గడీ కట్టుకున్నారు. మీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు కరివేపాకులా వాడి పారేశారు. మా ముఖ్యమంత్రి అందరినీ గౌరవంగా చూస్తారు. మీలా గేటు దగ్గర అవమానించి పంపించడం లేదు. వేదికలపై మంత్రులను ఈసడించుకోలేదు, ఈకముక్కలా తీసిపారేయలేదు. దళిత డిప్యూటీ సీఎంను కారణం చెప్పకుండా బర్తరఫ్ చేసిన చరిత్ర కూడా కేసీఆర్‌దే' అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.'అవినీతి సొమ్ములో వాటా అడిగిన సొంత బిడ్డను పార్టీ నుంచి గెంటివేసింది మీ చరిత్ర. పదేళ్ల అధికారంలో నిజాయితీగల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పక్కన పెట్టి రిటైర్డ్ అధికారులతో రాజ్యం నడిపారు. తెలంగాణ పోలీసులు ఏం పీకుతున్నారంటూ వాగుతున్నారు. వెయిట్ చేయి.. అన్ని చూస్తున్నాం. సొంత ఇళ్లు చక్కబెట్టుకోలేని నువ్వు మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతావా?. నీ చెల్లెలు అడిగిన ఒక్క ప్రశ్నకైనా ఇప్పటివరకు సమాధానం చెప్పావా?. జూబ్లీహిల్స్ ఉ పఎన్నికల నేపథ్యంలో కేటీఆర్ చేస్తున్న రాజకీయ ప్రదర్శనలను ఆపు. నువ్వెంత ఎగిరిపెడ్డా ఉపయోగం లేదు..

సమగ్ర తెలుగు దినపత్రిక
అడుగు
The Step Towords The Truth..

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

రాయపర్తి, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు



పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి, దేవరుప్పుల మండలాల్లో సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో పాటు పాలకుర్తి, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించగా, ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాల ప్రచారం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అసత్య ప్రచారాలను ఎదుర్కొని, సోషల్ మీడియా వేదికల్లో నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని సూచించారు. యువత కాంగ్రెస్ పార్టీకి పునాది అని, గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేయాలని ఆమె అన్నారు. ఆయా సమావేశాల్లో బ్లాక్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):
పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బంజారాహిల్స్‌లోని తన నివాసంలో పంచాయతీ రాజ్



శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని రహదారులు, డ్రైనేజ్, మౌలిక వసతులు, పంచాయతీ భవనాల నిర్మాణంపై విపులంగా చర్చించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని, పనులు నిలిచిపోకుండా నాణ్యతతో పూర్తి చేయాలని ఆమె సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై సమీక్షించి నిధుల విడుదల చర్యలను సమీక్షించారు. ఈ సమావేశంలో ఈఈ, డిఈ, ఇంజనీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి

పాలకుర్తి, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. గురువారం జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ మద్దతు తెలిపిందని, అయినప్పటికీ సీఎం కావాలని హైకోర్టులో కేసు వేసి రిజర్వేషన్‌ను అడ్డుకున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లులో ఇతర మతస్థులను తొలగిస్తే, దానిని పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు బీజేపీ సిద్ధమని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్, పార్టీ నాయకులు నవీన్ రెడ్డి, సతీష్, దేవరాజు, పబ్బా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గీసుకొండలో గంజాయి విక్రేత అరెస్ట్

గీసుకొండ, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):
వరంగల్ జిల్లా, గీసుకొండలో పోలీసులు గంజాయి విక్రేతను అరెస్ట్ చేశారు. ధర్మారం ప్రాంతంలో పహారా నిర్వహిస్తున్న సమయంలో




బీహార్‌కు చెందిన మోహన్ కుమార్ అనే వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి 40 గ్రాముల ఎండు గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా గంజాయి విక్రయిస్తుండగా పట్టుబడినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు గీసుకొండ సీఐ డి. విశ్వేశ్వర్ వెల్లడించారు.

## బీహార్ ఎన్నికలు..

**మొదటిపేజీ తరువాయి..**

మీడియా కథనాల ద్వారా వెల్లడి అవుతోంది. సీఎం అభ్యర్థిగా ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వీ యాదవ్‌ను ఎంపిక చేసినట్లు ఆ కథనాల సారాంశం. దీనిపై ఈ రోజు అంటే.. గురువారం సాయంత్రం మహాగఠ్‌బంధన్‌లోని పార్టీలన్నీ కలిసి ప్రకటిస్తాయని సమాచారం. 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి రెండు దశల్లో.. అంటే నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆర్జేడీ 143 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. సీపీఐ 9, సీపీఐ (ఎం) 4 స్థానాల్లో అభ్యర్థులను రంగంలోకి దింపింది. మరో ఎనిమిది స్థానాల్లో మాత్రం ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు.. ఎవరికి వారు తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అంటే మహాగఠ్‌బంధన్‌లోని పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొందని దీనిని బట్ట అర్థమవుతుంది. అయితే ఈ కూటమిలో చీలక ఏర్పడిందంటూ ఇప్పటికే పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెలువడనున్నాయి. దీంతో ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

## సబ్ రిజిస్ట్రార్ల నియామకం

**మొదటిపేజీ తరువాయి..**

వెల్లడించారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా నియమించిన అధికారులు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉ ద్యోగాలు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రకటించారు. జీపీవోలు, ఇంజినీర్లు, సర్వేయర్ల నియమకాలతో ఉపాధి అవకాశాలని తమ ప్రభుత్వం విస్తరించిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని నియమించామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగుల కలలు కల్లలు అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆక్షేపణలు.. చమురుకు రెక్కలు

**మొదటిపేజీ తరువాయి..**

పేర్కొన్నారు.'ఇది ఒక ముఖ్యమైన రోజు అవుతుంది. ఇవి ఎంతో పెద్ద, ప్రభావవంతమైన ఆంక్షలు. వాటిని రష్యా రెండు ప్రముఖ చమురు కంపెనీలపై విధించాం. యుద్ధం పరిష్కారం అవుతుందని మేం ఆశిస్తున్నాం. క్షిపణులు, ఇతర ఆయుధాలపై వివిధ ప్రశ్నలకు సమాధానమిచ్చాం. కానీ వాటి అవసరం రాకూడదని భావిస్తున్నాం. వారు చాలా కాలంగా ఏర్పాటు చేసుకున్న సరిహద్దుల వద్దే ఆగి ఇంటికి తిరిగి వెళ్లాలని మేం కోరుకుంటున్నాం. గత వారం దాదాపు 8వేల మంది సైనికులు మరణించారు. రష్యన్లు, ఉక్రెయిన్లు ఇద్దరూ చనిపోయారు. ఇది చాలా విచిత్రమైన విషయం. ఇది ముగియాలని మేం కోరుకుంటున్నాం. ఈ యుద్ధం నాలుగేళ్లుగా కొనసాగుతోంది. నేను అధ్యక్షుడిగా ఉన్నట్లయితే ఈ యుద్ధం మొదలయ్యేది కాదు' అని ట్రంప్ వైట్ హౌస్‌లో నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇప్పుడు ఎందుకు ఆంక్షలు విధించారు అనే అడిగిన ప్రశ్నలకు, ఇది సరైన సమయం అనిపించిదని ట్రంప్ చెప్పారు. తాము చాలా కాలంగా ఎదురు చూస్తున్నామని చెప్పారు. ట్రంప్ నిర్ణయాన్ని నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్ ప్రశంసించారు. ఉక్రెయిన్‌లో శాంతి సాధనలో ట్రంప్ తీసుకున్న చర్యలు ప్రశంసనీయమైనవి అన్నారు. పుతిన్‌తో చర్చల్లో ఉన్న అడ్డంకులను తొలగించడంలో ఆయన పాత్ర ముఖ్యమైనదని, ట్రంప్ నాయకత్వంలో నాటో మరింత బలపడుతోందని పేర్కొన్నారు. అలాగే రష్యాపై ఆంక్షలు విధిస్తున్నట్లు యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ (%ాఫీూజ%) ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వెల్లడించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని తెలిపింది.యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

## ఎన్నికల ఇంచార్జీగా పులి

పాలకుర్తి, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగనున్న ఉప ఎన్నికల సందర్భంగా వెంగళరావు నగర్ డివిజన్ ఇన్చార్జిగా



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఓబిసి విభాగం కో ఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ నియామకంపై కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని తన నివాసంలో గణేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ఓబిసి విభాగం చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

అగ్నికి ఆహుతైంది. ఈ దారుణ ఘటనలో 20 మంది వరకు దుర్మరణం పాలవ్వగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం తెల్లవారు జామున 3.30 గంటల సమయంలో జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో చాలామంది నిద్రలో ఉండగా మంటలు వ్యాపించడంతో బయటపడేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కొందరు ఎమర్జెన్సీ డోర్లు బద్దలు కొట్టి బయటపడ్డారు. అయితే మంటలు మరింత వేగంగా వ్యాపించడంతో చాలామంది బయటకు రాకుండానే మృతిచెందారు.
అగ్నిప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ఇది ఒక తీవ్ర విషాదం. మొదట చిన్న ప్రమాదమని భావించిన డ్రైవర్లు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ మంటలు ఒక్కసారిగా విస్తరించడంతో ప్రమాదం ఘోరరూపం దాల్చింది. డ్రైవర్లిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని తెలిపారు.

బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. వీరిలో చాలా మంది హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారున్నారు. అశ్విన్‌రెడ్డి (బీరంగూడ), సుబ్రమణ్యం (బహదూర్‌పల్లి), ప్రశాంత్, గుణసాయి (సూరారం), అర్గ బందోపాధ్యాయ్ (మియాపూర్), నవీన్‌కుమార్ (వనస్థలిపురం), వేణు (చింతల్), శ్రీహర్ష (నిజాంపేట్), శివ (గచ్చిబౌలి), గ్లోరియా శ్యామ్ (గచ్చిబౌలి), యువన్ శంకర్ రాజ్ (ఎల్బీనగర్), ధాత్రి, రామారెడ్డి, అమృత్‌కుమార్, మంగా చందన, సూర్య, ఉమాపతి, పంకజ్ తదితరుల వివరాలు లభించాయి. వీరిలో పలువురు పరారైనట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

ప్రమాదం నుంచి బయటపడ్డ జయసూర్య, రామిరెడ్డి, అకీరా, వేణుగోపాల్ రెడ్డి, హారిక, సత్యనారాయణ, శ్రీలక్ష్మీ, నవీన్ కుమార్, అఖిల్, జస్మిత, రమేష్, సుబ్రహ్మణ్యం తదితరులు తీవ్ర షాక్‌లో ఉన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం 20 మంది చికిత్స పొందుతున్నారు. బస్సు పటాన్‌చెరువు నుంచి బయలుదేరి బెంగళూరుకు వెళ్తుండగా ఉల్లిందకొండ క్రాస్ వద్ద బైక్‌ను ఢీకొట్టింది. ఆ బైక్ బస్సు కిందకి చేరస్తి మంటలు ఒక్కసారిగా చెలరేగి బస్సు మొత్తాన్ని చుట్టేసినట్లు అధికారులు తెలిపారు.

జిల్లా కలెక్టర్ సిరి స్వయంగా ప్రమాదస్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ, ఇది చాలా దారుణమైన ఘటన. బైక్ బస్సు కింద చిక్కుకోవడంతో మంటలు చెలరేగాయి. డోర్ ఓపెన్ కేబుల్ తెగిపోవడంతో ప్రయాణికులు బయటపడలేకపోయారు. ఇప్పటి వరకు 11 మృతదేహాలను వెలికితీశాం. 20 మంది సురక్షితంగా బయటపడ్డారని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ పర్యటనలో ఉన్నప్పటికీ ప్రమాదం వివరాలను తెలుసుకున్న వెంటనే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశాం. సహాయక చర్యలు వేగంగా కొనసాగాలి అని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తంచేసి అధికారులకు తక్షణ సహాయక చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు.


వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్నటేకూరు వద్ద జరిగిన ఈ బస్సు ప్రమాదం మనసు పగలగొట్టింది. చాలామంది ప్రయాణికులు సజీవదహనం కావడం అత్యంత దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు తీవ్ర సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రమాదానికి గల కారణాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా కూడా తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం రాష్ట్ర ప్రజలను విషాదంలో ముంచేసింది.




## శిన్న శీకు ముక్కతో మొబైల్ స్టాండ్!?

గీ కాలంల ఎవల దగ్గర సూసినా, సెల్ పోనేనాయె. ఇగ గా ఫోన్ ని శేతుల పట్టుకొని ఎంత కాలమని ఉంటం. కాసేపు పక్కన పెట్టాలంటే అయితాది? ఏం సూడాలన్నా, సూడొద్దన్నా పోను సూసుడేనాయె. పానం పోయినా, పోను ఒదిలేటట్లు లేరాయె. మరి ఊకె పోను సూసెటోల్లకు



శేతుల పట్టకునే రికాం ఇచ్చేటందుకు గా పోను స్టాండ్లను కనిపెంట్టిండ్లు. ఇగ గదానికి పైసలతయి కద. గదాన్ని ఇంట్లనే శేసుకుంటే ఎట్లుంటది?
ఒకాయెనె శిన్న రాతెండి శీకు ముక్కును తీసుకుండు. గదాన్ని ఒక్కతీర్గ మూడు దిక్కులకు మలిసిండు. ముందుగ 'యు' లెక్క, తర్వాత 'వి' లెక్క, శివరకు కొండ్ల లెక్క మల్సిండు. గంతే, పోను స్టాండ్ తయారైంది.
ఇగో ఊకె పోను సూసుడే కాదల్ల. చేతులకు శెమ లేకుండ గూడ శేసుకోండ్లి.

## బోధనా సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్

జనగామ, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):
జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ప్రభుత్వ దవాఖానలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. మొత్తం 52 పోస్టులు కాంట్రాక్ట్ విధానంలో భర్తీ చేస్తామని, వాక్-ఇన్ ఇంటర్వ్యూ నవంబర్ 5, 2025న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు చంపక్ హిల్స్ ఎంసిహెచ్ కార్యాలయంలో నిర్వహించబడుతుందన్నారు. అభ్యర్థులు %ఒఒఒ.స్రఎ.యిఅస్త్రుశీఅ% వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకి హాజరుకావాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు జీ౦1 నిర్మాణానికి ప్రభుత్వ అనుమతి

జనగామ, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):



ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చిన్న స్థలాలు కలిగిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద సడలింపు ఇచ్చిందని. పట్టణ ప్రాంతాల్లో 400 చదరపు అడుగుల కంటే తక్కువ స్థలాల్లో కూడా ఇళ్లు జీ౦1 (గ్రౌండ్ ప్లస్ వన్) పద్ధతిలో నిర్మించుకునేందుకు అనుమతించిందని జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. అలాగే ఇంటి కనీస కార్పెట్ ఏరియా 323 చ.అ. ఉండాలని, కిచెన్, బాత్‌రూమ్, టాయిలెట్ తప్పనిసరిగా ఉండాలని జీవోలో స్పష్టంచేశారని తెలిపారు. నిర్మాణ దశలవారీగా రూ.5 లక్షల మంజూరును విడుదల చేస్తారని వివరించారు ు రూఫ్ పూర్తి అయిన తర్వాత రూ.1 లక్ష, కాలమ్స్ నిర్మాణం తరువాత మరో రూ.1 లక్ష, గోడల నిర్మాణం తరువాత రూ.2 లక్షలు, పూర్తి నిర్మాణం తరువాత రూ.1 లక్ష చెల్లించబడుతుంది. ఇప్పటివరకు జిల్లాలో 5793 ఇళ్లు మంజూరు కాగా, 4950 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. జీ౦1 పద్ధతిలో ఇళ్లు నిర్మించుకునేందుకు జనగాం పట్టణ, స్టేషన్ ఘనపూర్ లబ్ధిదారులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. మొత్తం రూ.77.28 కోట్లు లబ్ధిదారులకు విడుదలయ్యాయని వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం

జూబ్లీహిల్స్, అక్టోబర్ 23 (అడుగు న్యూస్):
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మధుర్ నగర్‌లో ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రచార



స్టిక్కర్లు ఇంటి ఇంటికి అతికించి, ప్రజలను టీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పుట్టాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సునీత గోపీనాథ్ విజయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. హైడ్రా పేరుతో పేదల జీవితాలను కష్టాల్లోకి నెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరుగుతోందని, ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. సీఎం కేసీఆర్ సూచించిన అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసినా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధు, చింతల యాదగిరి, జిల్లా, మండల, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర తెలుగు దినపత్రిక అడుగు The Step Towords The Truth..

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

## విరాట్ ఖాతాలోకి చెత్త రికార్డ్

ఆస్ట్రేలియా సిరీస్‌లో భారీ అంచనాల నడుమ రీ ఎంట్రీ ఇచ్చిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి విఫలమయ్యాడు. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 17 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో విరాట్ తన సుదీర్ఘ కెరీర్‌లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అదేంటంటే? ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన విరాట్ పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఫెయిల్ అయ్యాడు. ఆ మ్యాచ్‌లో 8 బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే ఔట్ అయ్యాడు. ఇక రెండో వన్డేలోనైనా ఆకట్టుకుంటాడని అందరూ



ఆశించారు. కానీ ఆడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో విరాట్ నిరాశ పర్చాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో, జట్టు స్కోర్ 17 పరుగుల వద్ద బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ వేసిన ఆరో ఓవర్లోనే భారత్‌కు రెండు షాక్‌లు తగిలాయి. తొలి బంతికి గిల్ ఔట్ కాగా, ఆరో బాల్‌కు విరాట్ పెవిలియన్ కు చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన నిమిషాల్లోనే కోహ్లీ ఔట్ అయ్యాడు. జేవియర్ వేసిన ఆరో ఓవర్ ఐదో బంతికి విరాట్ పరుగులేమీ చేయకుండానే %ాడీఔ%గా విరాట్ ఔట్ అయ్యాడు. దీంతో అభిమానులు మరోసారి నిరాశ చెందారు. కాగా, విరాట్ 2008లో అరంగేట్రం చేశాడు. 17ఏళ్ల కెరీర్‌లో ఇప్పటిదాకా 304 వన్డే మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సుదీర్ఘ వన్డే కెరీర్‌లో వరుసగా డకౌట్ అవ్వడం మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇంతకుముందు 2021లో అహ్మదాబాద్‌లో జరిగిన టెస్టులో, %ు%20లో విరాట్ వరుసగా రెండుసార్లు డకౌట్‌గా నిలిచాడు. అయితే ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో డకౌట్ అవ్వడం ఇది విరాట్‌కు రెండోసారి. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కు ఇది 40వ డకౌట్. ఈ లిస్ట్‌లో భారత మాజీ బౌలర్ జహీర్ ఖాన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు అన్ని ఫార్మాట్లలో కలిపి 43సార్లు డకౌట్ అయ్యాడు.ఆస్ట్రేలియాలో అడిలైడ్ మైదానం విరాట్‌కు అచ్చొచ్చిన గ్రౌండ్. ఈ గ్రౌండ్‌లో కోహ్లీ ఇప్పటిదాకా అత్యంత విజయవంతమైన విదేశీ బ్యాటర్‌గా ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ అడిలైడ్‌లో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉండడం విశేషం. కానీ, ఈ మ్యాచ్‌తో అడిలైడ్ గ్రౌండ్‌లో తొలి డకౌట్ నమోదు చేశాడు.

**సిరీస్ కోల్పోయిన టీమ్‌ఇండియా**
**సిరీస్ వశం చేసుకున్న ఆసీస్**
**ఆదుకున్న రోహిత్, అయ్యర్!**
**మరోసారి విఫలమైన కోహ్లి**

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్‌ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్‌ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్‌లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్‌కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్‌లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్



ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 74), కూపర్ కన్నోలీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు.

విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లీ(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78

ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు.

## సెమీస్‌కు భారత్

### స్మృతి, ప్రతీక శతకాల మోత

హ్యాట్రిక్ ఓటముల తర్వాత భారత్ మళ్లీ విజయం సాధించింది. వర్ష ప్రభావిత మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 53 పరుగుల (డక్‌వర్త్%-%లూయిస్ పద్ధతి) తేడాతో గెలిచి ప్రపంచకప్ సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన భారత్ 49 ఓవర్లలో 3 వికెట్లకు 340 పరుగులు చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన (35 బంతుల్లో 109బీ 10 ఫోర్లు, 4 సిక్స్‌లు), ప్రతీక రావల్ (134 బంతుల్లో 122బీ 13 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకాలతో పటిష్ట పునాది వేశారు. జెమీమా రోడ్రిగ్స్ (76 నాటౌట్) దూకుడుగా ఆడి జట్టును భారీ స్కోరు వైపు నడిపింది. వర్షం కారణంగా కివీస్ లక్ష్యం 44 ఓవర్లలో 325 పరుగులుగా సవరించగా, వారు 271/8కే పరిమితమయ్యారు. హాలిడే (81), గేజ్ (65 నాటౌట్) అర్ధశతకాలు వృథా కాగా, రేణుక, క్రాంతి చెరో రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో భారత్ సెమీస్‌లోకి అడుగుపెట్టగా, న్యూజిలాండ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.





సమగ్ర తెలుగు దినపత్రిక అడుగు The Step Towords The Truth..



## గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆపర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## 25న ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్!

ఈ యేడాది రశ్మిక వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ సమ్ థింగ్ స్పెషల్. చిరకాలంగా ప్రేమించుకుంటున్న విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహ నిశ్చితార్థం ఇదే యేడాది జరిగింది. అలానే యేడాది ప్రారంభంలో విడుదలైన 'ఛావా' భారీ విజయాన్ని అందుకుని, రశ్మిక సత్తాను జాతీయ స్థాయిలో మరోసారి నిరూపించింది. అయితే ఆ తర్వాత వచ్చిన 'సికిందర్, కుబేర, థామా' చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో పెద్దంత బజ్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్'పై ఇప్పుడు అందరూ దృష్టి పెట్టారు. కంటెంట్ ప్రధానంగా నటుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా భాషల్లో విడుదల కాబోతోంది. దీనికి ముందు ఈ నెల 25న థియేట్రికల్ ట్రైలర్ రానుంది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింప చేస్తుందని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి చెబుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరాలు సమకూర్చిన 'ది గర్ల్ ఫ్రెండ్'లోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి.



## రెడ్‌కలర్ డ్రెస్‌లో మెరిసిన శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%ు% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కి డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది.

## బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోత



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

## దీపావళి వేడుకల్లోనూ సమంత ఆ వ్యక్తి పక్కనే...

అయితే స్టార్ హీరోయిన్ సమంత పంచుకున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. దర్శకుడు రాజ్ తో కలిసి సమంత దీపావళి పండగను జరుపుకున్నారు. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల పై అభిమానులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. గత కొన్నాళ్లుగా సమంత రాజ్ రిలేషన్ లో ఉన్నారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సమంత ఇటీవలే నిర్మాతగా మారింది. రీసెంట్ గానే శుభం అనే సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. తెలుగు ఇండస్ట్రీలో ఒకానొక సమయంలో ఏలింది సమంత.. ఏ స్టార్ హీరో సినిమా చూసినా హీరోయిన్ గా సమంతానే ఉండేది. అయితే గతకొంతకాలంగా



సమంత సినిమాలు చేయడం లేదు. మొన్నటివరకు మాయోసైటిస్ తో బాధపడిన సమంత ఇప్పుడు తిరిగి సినిమాల్లో రాణిస్తుంది. ఇదిలా ఉంటే ఈ మధ్య సమంత మరోసారి రిలేషన్ లో ఉంది అంటూ రకరకాల వార్తలు వస్తున్నాయి. త్వరలో సమంత పెళ్లి చేసుకోబోతుందంటూ వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత డేటింగ్ చేస్తుందని కొద్దిరోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో రాజ్ నిడిమోరు పాపులర్ అయ్యారు. ఈ మధ్యకాలంలో సమంత, రాజ్ నిడిమోరు కలిసున్న ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఇప్పుడు దీవాళీ సెలబ్రేషన్ ఫోటోలు వైరల్ అవ్వడంతో సామ్, రాజ్ రిలేషన్ పై అభిమానుల అనుమానాలకు మరింత బలం చేకూరింది.

Printed, Published & Owned by Margam Rama on behalf of ADUGU DIGITAL MEDIA Pvt. Ltd, Printed and Published at ADUGU PRESS, H No: 7-120, PALAKURTHI Village & Mandal, Jangaon District, Telangana, PIN: 506146. Chief Editor: Dr.Margam Lakshmi Narayana, Ph.No. : 8499990005